నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం అక్టోబర్ 16, 2024 www.navatelangana.com

సమస్యలుంటే చెప్పండి

- వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని 33వ వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజ్ సమస్య, నీటి సమస్య ఉందని తెలియజేయడంతో, వెంటనే స్పందించి దగ్గరుండి డ్రైనేజ్‌ను శుభ్రం చేయించి, అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యను పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, ఎస్సై, పర్వేజ్, జవాన్ రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.


చెత్తను శుభ్రం చేయిస్తున్న ఇందు ప్రియ

లింగంపల్లిలో కత్తిపొట్ల కలకలం

నవతెలంగాణ-సదాశివపగర్

సదాశివపగర్ నగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో కత్తిపోట్లు కలకలం రేపాయి. ఎస్ఐ రంజిత్ కుమార్ వివరాల ప్రకారం.. డబ్బుల వివాదం నేపథ్యంలో గుండెల్లి మోహన్, గుండెల్లి సాయిలు, అనిల్ కుమార్ అను వ్యక్తులను అదే గ్రామానికి చెందిన గుండేళ్లి సంతోష్, ప్రదీప్, శ్రీకాంత్, ఆకాష్ కత్తితో దాడి చేసినట్టు తెలిపారు. దీంతో మోహన్ సాయిలుకి తలకు గాయాలు అయినట్టు తెలిపారు. దీంతో వారిని ప్రభుత్వ స్పాత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



ఆసక్తి, సృజనాత్మకత
బాలోత్సవం



- పిల్లలకు సమాజం పట్ల విశాలదృక్పథం పెంపొందించేలా 'చదువుల పండుగ'
- బట్టీ చదువులకు స్వస్తి పలికి ఇష్టపడి చదివేలా ప్రోత్సాహం
- నవంబర్ 8,9 తేదీల్లో నిర్వహణకు ఏర్పాట్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

ఉరుకులు పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీనపడ్డాయి. కుటుంబ బంధాలు, స్నేహ భావాలూ కుంచించుకుపోతున్నాయి. సహకారతత్వం సడలుతోంది. పెద్దవారికి, సాటివారికి సేవ చేయాలన్న భావన కొరవడుతోంది. ప్రస్తుతం కుటుంబాల్లో పిల్లలు ఎన్ని నేర్చుకున్నా వాటిని ప్రదర్శించేందుకు వేదికలు, వేడుకలూ పెద్దగా ఉండటం లేదు. ఇండ్లల్లో పెద్దవారు ఉండక, ఉన్నా పిల్లలకు కేటాయించే సమయం లేక కథలూ, కబుర్ల ద్వారా ధైర్యం, శౌర్యం, సేవాగుణం వంటి వాటి గురించి వినే అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లల్లో ఆసక్తి, సృజనాత్మకతను పెంపొందించేలా, సమాజం పట్ల విశాల దృక్పథం అలవర్చేలా 'బాలోత్సవం-చదువుల పండుగ-2024'తో పిల్లలకు వేదిక కల్పించనున్నారు. జనవిజ్ఞాన వేదిక, మల్లుస్వరాజ్యం ట్రస్ట్, ఆల్ పెన్షనర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 8, 9 తేదీల్లో మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ హై స్కూల్‌లో నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్ల నుంచి ఇద్దరు చొప్పున విద్యార్థులను ఆహ్వానిస్తుంది. కాగా ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, డీఈవోతో పాటు విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ మకరంద్ తదితరులు సహాయ సహకారాలు అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

బాలలే భావి భారత భవిష్యత్తు. పిల్లల గురించి ఆలోచించడమంటేనే దేశ భవిష్యత్తు గురించి యోచించడం. మార్పు ఏదైనా మొదట పిల్లల నుండే రావాలి. ఆ ఆలోచన నుంచే ఇందూరు బాలోత్సవం అంకురించింది. ఒక పక్క బాలల ప్రతిభా పాటవాలూ, శక్తి యుక్తులూ పెరుగుతున్నాయి. కొత్త రకమైన ఆటలు, సినిమాలు, సాంస్కృతిక రూపాలు సైతం సెల్‌ఫోన్లు, ఇంటర్‌నెట్, టీవీల ద్వారా పిల్లలకు అందుతున్నాయి. మరోవైపు చూస్తే ఆటపాటలూ, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయి. పుస్తకాలతో కుస్తీ పాఠాలు, బట్టీ పట్టి చదువులు, హోం వర్క్ యుద్ధం... ఇదే బడి పిల్లల జీవితంగా మారింది. జీవితానికి చదువు చాలా ముఖ్యమే. కానీ, పిల్లలు ఒత్తిడితో కష్టపడి కాక, ఇష్టపడి చదివే వాతావరణం కావాలి. వారి అభిరుచులనూ, ఆసక్తులనూ, సృజననూ, జ్ఞానతృష్ణనూ ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలి. మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి కొంతయినా తిరిగి ఇవ్వాలన్న సామాజిక చైతన్యం పెరగాలి. కుల, మత తారతమ్యాలు సమసిపోవాలి. అంతా ఒక్కటనే భావన పెరగాలి. చిన్నారుల్లో ఇటువంటి విశాల భావనలు పెరగడానికి, సృజనను ప్రోత్సాహించటానికి " ఇందూరు బాలోత్సవం - చదువుల పండుగ"ను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.

బాలోత్సవంలో పోటీలు

బాలోత్సవం నిర్వహణలో భాగంగా విద్యార్థులకు మూడు విభాగాల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే పోటీలు, సాంస్కృతిక పోటీలతో పాటు జాయ్ ఆఫ్ లెర్నింగ్ విభాగాల కింద పోటీలు నిర్వహించనున్నారు.

రెండు రోజుల పాటు నిర్వహణ

జనవిజ్ఞాన వేదిక, మల్లుస్వరాజ్యం ట్రస్ట్, ఆల్ పెన్షనర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఇందూర్ బాల్సోతవం-చదువుల పండుగ 2024' పేరిట నవంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్నారు. మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో ఇందుకోసం ఏర్పాట్లు చేపడుతు న్నారు.


నిజామాబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్ల నుంచి ఇద్దరు చొప్పున విద్యార్థులను ఆహ్వానిస్తున్నారు. 6, 7వ తరగతుల విద్యార్థులు ఒక గ్రూప్‌గా, 8, 9, 10వ తరగతి విద్యార్థులు మరో గ్రూప్‌గా ప్రత్యేక పోటీలు నిర్వహించనున్నారు.

బాలోత్సవం లక్ష్యం

- ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి
- మానవత, సంస్కరణాభిలాష, పరిశీలన స్వభావం పెంపొందించడం
- అభిరుచులకు, ఆసక్తులకు, సృజనకు, జ్ఞానతృష్ణకు ప్రోత్సాహం
- సమాజానికి ఉపయోగపడే విద్య
- ఆడుతూ, పాడుతూ విద్య నేర్చుకోవడం
- మూఢనమ్మకాలు, మత్తు, అవినీతి, వివక్షత, కులమత వివక్షత నిర్మూళన

ఆడుతూ, పాడుతూ విద్య నేర్చుకోవాలి

రవీంద్రనాథ్ సూరి. బాలోత్సవం కమిటీ అధ్యక్షులు



పిల్లల్లో దాగిన అద్భుత అసమాన ప్రతిభా పాటవాలను వెలికి తీసే వేదికగా ఈ బాలోత్సవం చదువుల పండగ కార్యక్రమం చేపడుతున్నాం. పాఠశాల స్థాయిలో నేర్పవలసిన అంశాలు సరైన పద్ధతిలో నేర్పడం లేదు. ఆడుతూ, పాడుతూ విద్య నేర్చుకోవాలి. అది తనకు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలి. అందుకే చీకటిని తిడుతూ కూర్చోకుండా మన వంతు బాధ్యతగా పండుగ వాతావరణంలో విద్యార్థులకు సరైన ఆలోచన విధానంతో కూడిన కార్యక్రమాలు రూపకల్పన చేద్దామనే భావన లోనుంచి పుట్టినదే బాలోత్సవం.

బాలల బంగారు భవితకు బాటలు వేద్దాం

నర్రరామారావు. బాలోత్సవం కమిటీ ప్రధాన కార్యదర్శి



మన కంటి వెలుగు, మన కలల మెరుపు మన పిల్లలే. ఇంటా బయటా వెల్లివిరిసేది, ఆహ్లాదం వెల్లువెత్తేదీ చిన్నారులతోనే. వారి బంగారు భవితకు బాటలు వేసేలా, వారి అభిరుచులనూ, ఆసక్తులనూ, సృజననూ, జ్ఞానతృష్ణనూ ప్రోత్సాహించే పరిస్థితులు కల్పించాలి. మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి కొంతయినా తిరిగి ఇవ్వాలన్న సామాజిక చైతన్యం పెరగాలి. కుల, మత తారతమ్యాలు సమసిపోవాలి. అంతా ఒక్కటనే భావన పెరగాలి. చిన్నారుల్లో ఇటువంటి విశాల భావనలు పెరగడానికి, సృజనను ప్రోత్సహించటానికి " ఇందూరు బాలోత్సవం - చదువుల పండుగ" ను నిర్వహిస్తున్నాం. విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించండి.



ఆర్‌ఓబీల నిధులు కేంద్రం డిపాజిట్ చేసింది

- రాష్ట్ర ప్రభుత్వం కేటాయించక పోవడంతోనే పనులు ఆలస్యం
- ఎంపీ అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

జిల్లాలోని రైల్వే ఓవర్ బ్రిడ్జీ (ఆర్ ఓ బీ)లకు సంబంధించిన నిధులను కేంద్ర ప్రభుత్వం 2021లోనే మొతం డిపాజిట్ చేసిందని, ఆ నిధులు ఏమయ్యాయో అని ఎంపీ అర్వింద్ అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జీల పనులపై కలెక్టరేట్ లో మంగళవారం సమీక్ష సమావేశం అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని 543 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్క నిజామాబాద్ నియోజకవర్గానికే 7 ఆర్ వోబీ లు మంజూరయ్యాయని, ఒకదానికి సంబంధించిన పనులు పూర్తికాగా, నాలుగు వివిధ దశల్లో ఉన్నాయని, బోధన్‌లో ఒక ఓవర్ బ్రిడ్జి, మరో అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతాయన్నారు. రైల్వే బ్రిడ్జీలకు సంబంధించిన అంశంపై తాను ఇప్పటికే చాలా సార్లు ప్రస్తావించాను అని, ఆ విషయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు తెలియదేమోనని ఎద్దేవ చేశారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జీ ఒక్కటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రారంభమైందని, మిగతా బ్రిడ్జీలన్నీ వందశాతం రైల్వేశాఖకు చెందినవేనని తెలిపారు. మాధవనగర్ ఆర్ వో బీ అంచనా రూ.93కోట్లు కాగా, రివైజ్డ్ ఎస్టిమేషన్ .103 కోట్లయ్యిందని, రూ.10 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. 2024 ఏప్రిల్‌లో అంచనాలు రూపొందించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, జూన్ 2025 నాటికి రైల్వే పరిధిలోని పనులు పూర్తవుతాయని, అదే సమయానికి తమ పరిధిలోని పనులను పూర్తి చేస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని అర్వింద్ ప్రశ్నించారు. రివైజ్డ్ ఎస్టిమేషన్ కు సంబంధించిన రూ.10 కోట్లు మంజూరు చేయించడంతోపాటు కాంట్రాక్టర్ కు బిల్లులు ఇప్పించాలని పిసిసి మహేశ్ కు సూచించారు.

హామీల అమలు కోసం ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్

నవతెలంగాణ-భిక్కనూర్


నినాదాలు చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

హామీల అమలు కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎస్ వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) భిక్కనూర్ మండల ప్రథమ మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సీతారామయ్య ఏచూరి నగర్ సభ ప్రాంగణంలో ప్రథమ సభ ప్రారంభానికి ముందు పార్టీ సీనియర్ నాయకురాలు పేరం నర్సవ్వ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ అనేక హామీలిచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. సీపీఐ(ఎం) అనేక ప్రజాపోరాటాలు చేపట్టి విజయం సాధించినట్టు గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పోడు భూముల సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా, ఆసరా పింఛన్లు, ఇందిర ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కే చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కొత్త నరసింహులు, రామస్వామి, సిద్ధ రాములు, చంద్రకళ, ప్రవీణ్ , నర్సింలు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా నియామకం

- డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రం అందజేసిన డీఈవో

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


నియామకపత్రం అందజేస్తున్న డీఈవో

ఇటీవల డీఎస్సీలో ఎంపికైన వారికి డీఈవో దుర్గాప్రసాద్ నియామ కపత్రాలు అందజేశారు. కలెక్టరేట్ లోని విద్యాశాఖ కార్యాల యంలో మంగళ వారం నియామక పత్రాలు అందజేశారు. డీఎస్సీలో జిల్లా నుంచి 464 మంది ఎంపికైన విషయం విదితమే. వీరిలో ఎస్జీటీలు, పీఈటీ, లాంగ్వేజ్‌పండిట్‌లు ఉన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పలువురు నియామకపత్రాలు అందుకున్న విషయం తెలిసిందే.

సోయా మిషన్‌లో ఇరికి విరిగిన చేయి

నవతెలంగాణ-మద్నూర్

సోయా మిషన్‌లో ప్రమాదవశాత్తు చేయి ఇరికి పూర్తిగా కోల్పోయిన ఘటన మండలంలోని చిన్న తడుగూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగుజూసింది. మండలంలోని చిన్న తడుగూర్ గ్రామానికి చెందిన బాలాజీ కట్వాడే అనే యువకుడు సోయా పంట మిషన్ పడుతుం డగా ప్రమాదవశాత్తు సోయా మిషన్‌లో చేయి పడి ఒక చేయి పూర్తిగా కోల్పోయాడు. మంగళవారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఖరగ్ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవరావు పటేల్ యువకున్ని పరామర్శించారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

నేడు దేశాయ్ బీడీ కంపెనీ ఎదుట ధర్నా

- విజయవంతం చేయండి : బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి జిల్లా దేశాయి బీడీ కంపెనీ ఎదుట నేడు(బుధవారం) జరిగే ధర్నాలో బీడీ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మాట్లాడుతూ దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా మన కష్టం మనకు కావాలని 16వ తేదీ బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేశ బీడీ కంపెనీ జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కార్ఖానాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నార న్నారు. కాబట్టి కార్మికులు ఇవన్నీ పక్కకు పెట్టి మన నుంచి వసూలు చేసిన 20 కోట్ల రూపాయల దోపిడిని అరికట్టడానికి జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు.

కానిస్టేబుళ్ల బదిలీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు కానిస్టేబుళ్లను బదిలీ చేస్తున్నట్లు సిపి కల్మేశ్వర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురు బదిలీ కాగా, సిరికొండ, ధర్పల్లి, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల నుండి ఒక్కొక్కరి చొప్పున బదిలీ అయ్యారు. వీరిని అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ లో భాగంగా బదిలీలు చేసినట్టు సిపి ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై నిర్లక్ష్యం తగదు

- దరఖాస్తులను సత్వరమే పూర్తి చేయాలి : సబ్ కలెక్టర్ కిరణ్మయి

నవతెలంగాణ-పిట్లం


భూముల కొలతలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ ల్యాండ్ దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం చేయడం తగదని సత్వరమే పరిష్కరించాలని బాన్సువాడ డివిజనల్ సబ్‌కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి స్థానిక అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దకొడప్‌గల్‌లో పర్యటించి తిరుగు ప్రయాణంలో పిట్లం మండలంలోని ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులతో పాటు ఫీల్డ్ వెరిఫికేషన్, పోతురెడ్డిపల్లి గ్రామ శివారులో నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ల్యాండ్ అక్విటేషన్ కొనసాగుతున్న పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నేషనల్ హైవే పక్కన గల నాన్ లే అవుట్ ప్లాట్లను పరిశీలించిన అనంతరం స్థానిక అధికారులతో మాట్లాడారు. మండలంలో 1384 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు వచ్చినప్పటికీ కేవలం 89 దరఖాస్తులను పరిష్కరించి మిగిలిన దరఖాస్తులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. మిగిలిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా సత్వరమే పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్ , ఎంపీ ఓ యాదగిరి, ఇరిగేషన్ ఏఈ రాజ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, మండల, డివిజనల్ సర్వేయర్‌లు తదితరులు పాల్గొన్నారు

గోసంగిలపై దాడిచేసిన వారిని శిక్షించాలి

- ఏసిపిని కలిసిన బస్సాపూర్ దళిత, గోసంగులు

నవతెలంగాణ-ఆర్మూర్



దళిత గోసంగిలపై దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బస్సాపూర్ గోసంగిలపై దాడులు చేసిన అగ్రవర్ణాలపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, రాష్ట్ర గోసంగి సంఘం ప్రతినిధులు మంగళవారం ఏసిపిని కలిశారు. బాల్కొండ మండలంలోని బస్సాపూర్ గ్రామంలో దళిత గోసంగిలపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని, బతుకమ్మ ఊరేగింపును అడ్డుకుని దళిత మహిళలను బూతులు తిట్టి భయభ్రాంతులకు గురి చేసిన వారిపై సమగ్ర విచారణ చేసి కారకులైన వారిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పోలీస్ వ్యవస్థ ఎవరి ఒత్తిడులకు లొంగకుండా బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డికి ఎస్సి 57 ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు నిరగొండ బుచ్చన్న, గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ బాధితులతో కలిసి విజ్ఞప్తి చేశారు. విచారణ చేపట్టిచర్యలు తీసుకుంటామని ఏసీపీ హామీఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గం అధ్యక్షులు గంధం గంగాధర్, సదుల వీరేశం, ఊర నర్సయ్య, గంధం మహిపాల్, సదుల రవికుమార్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్‌సాంగ్వాన్

పిల్లల హాజరు శాతం పెంచాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-సదాశివపగర్

అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డిలోని ఆంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్‌వాడీ టీచర్, సూపర్‌వైజర్‌లు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించి, విద్యార్థుల బరువు, ఎత్తులను పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనంను కలెక్టర్ వంట గదిలో పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్ నాయక్, సూపర్‌వైజర్, సిడిపిఒ, తదితరులు పాల్గొన్నారు.

20న సీపీఐ(ఎం) నగర మహాసభ



మాట్లాడుతున్న సిపిఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లో సిపిఐ(ఎం) నగర మహాసభ ఈనెల 20న జరగనుందని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత తెలిపారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని నాందేవ్ వాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో నగర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ స్థానిక సమస్యలు పరిష్కారం కోసం నిరసనలు దీక్షలు, ఆందోళనలు, అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. పార్టీ మహాసభ ఈ నెల 20న జరగబోతుందని తెలిపారు. ఈ మహాసభకు పార్టీ సభ్యులు పార్టీ శ్రేయోభిలాషులు, ప్రజలు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు కటారి రాములు, నల్వాల నర్సన్న, బొప్పని అనసూజ పాల్గొన్నారు.

లీజుకు హార్వెస్టర్

- లక్షరూపాయలకు దక్కించుకున్న మినార్‌పల్లివాసి


వేలంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఐకెపి కార్యాలయంలో మంగళవారం హార్వెస్టరర్ లీజుకోసం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సీజన్‌లో మినార్‌పల్లి గ్రామానికి చెందిన జమీల్ అనే వ్యక్తి లక్ష రూపాయలకు పాట పాడి హార్వెస్టర్‌ను లీజుకు తీసుకున్నట్లు ఐకెపి ఎపిఎం చిన్నయ్య తెలిపారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు లసిం గారి లక్ష్మి, సీసీలు భాస్కర్, శివకుమార్, శ్యామల, రాజయ్య, సునీత, కృష్ణ, తస్లీమా, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రమేష్
- రికార్డులు పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రమేష్ సందర్శించారు. ఆస్పత్రి రికార్డులను, అవుట్ పేషెంట్ రికార్డులను, ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకునేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గర్భిణీలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాధలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమగా సేవలు అందించాలన్నారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రమేష్

హెల్త్ సబ్ సెంటర్ స్థల పరిశీలన...

మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి కేటాయించి, గత ప్రభుత్వంలో భూమి పూజ చేసిన స్థలాన్ని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రమేష్ పరిశీలించారు. భూమి విషయంలో ఉన్న సమస్యలను తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్‌తో చర్చించారు. ఉపకేంద్ర నిర్మాణం చేపట్టేందుకు అనువుగా కేటాయించిన స్థలం సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఎండీవోను కోరారు. ఆయన వెంట సబ్ యూనిట్ ఆఫీసర్ సాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నరసింహ స్వామి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి మారుతి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కళా ఉత్సవ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


కళాఉత్సవ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

సెలవులు పూర్తి కాగానే మొదటి రోజే విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొనడం చక్కని కళా ప్రదర్శనలు చేయడం ఎంతో ఆకట్టుకుందని మండల విద్యాధికారి రాజ గంగారం అన్నారు. కళా ఉత్సవ్ మండల స్థాయి సాంస్కృతిక అంశాల్లో పోటీలు మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగాయి. ఈ పోటీలు ఆరు అంశాల్లో జరిగాయి. డాన్స్, సాంగ్స్, డ్రామా, చిత్రలేఖనం, నాటకం, వాయిద్యం ఇందులో విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. విజేతలకు రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ అభినందించి మెమోంటోలు అందజేశారు. కోకిల నాగరాజు కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. విజేతలుగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోమన్ పల్లి విద్యార్థిని బి.మనోరిత ప్రథమ స్థానం, మోడల్ కళాశాల విద్యార్థిని కే అపర్ణ ద్వితీయ స్థానం పొందగా, నృత్యంలో సాయిశృతి ప్రథమ స్థానం, కేజీబీవీ విద్యార్థిని అక్షయ ద్వితీయ స్థానం, కృష్ణవేణి మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులు జానపదంలో విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో నటరాజ నృత్యానికేతన్ నాట్య గురువు భాశెట్టి మృణాళిని, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించాలి

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు


పశువులకు టీకాలు అందజేస్తున్న పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పశువులకు తప్పనిసరిగా యజమానులు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో గ్రామంలోని 72 గోజాతి, 109 గేదేజాతి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ.. ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలన్నారు. అనంతరం గాలి కుంటు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశువుల యజమానులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ చిత్రసాయి, హెచ్ఏ స్వప్న, ఓఎస్ సత్యం, గోపాలమిత్ర స్వరన్, పశువుల యజమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఏరియా 5వ మహాసభను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)



మాట్లాడుతున్న పల్లపు వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 18న శుక్రవారం సిపిఐ(ఎం) ఏరియా ఐదవ మహాసభను జయప్రదం చేయాలని డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పట్టణంలో శాస్త్రి నగర్‌లో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్యతో కలిసి మాట్లాడారు. ఈ మహాసభ పట్టణంలో ఏజెన్సీ సంఘం కమలనెహ్రూ కాలనీలో ఈనెల 18న శుక్రవారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకులు పెద్ది వెంకట రాములు హాజరవుతున్నారని చెప్పారు. ఈమహాసభల జయప్రదానికి వ్యాపారవేత్తలు, శ్రేయోభిలాషులు ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు కొండ గంగాధర్, నాయకులు నవీద్, వెంకట్ నారాయణ, కుల్దీప్ శర్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఈరవత్రి

నవతెలంగాణ-ముప్కాల్

కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్యాతం వెంకట్ రెడ్డి ఇటీవల అకాల మరణం పొందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, టీజీ యండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, డీసీసీ డెలిగేట్ ఉపాధ్యక్షులు చంద రవి, రాజ్ కుమార్, పార్టీ శ్రేణులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

- పీడీఎస్‌యు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్రంలో మూడేళ్ల నుండి రూ.6వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ నగరంలో ఎన్ఆర్. భవన్ కోటపల్లి ఆఫీస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే అవలంబిస్తుందన్నారు. పీజు రీయింబర్స్‌మెంట్స్ ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులు అప్పులు చేసి మరీ సర్టిఫికేట్స్ తీసుకుం టున్నారని తెలిపారు. మరోవైపు యాజమాన్యాలు అప్పులు, జీతాలు చెల్లించలేమని సోమవారం నుంచి కళాశాలల బంద్‌కు పిలుపునివ్వడం బాధాకరమ న్నారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయక పోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నిరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పిడి ఎస్యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు మహిపాల్, నాయకులు మమత, నజీర్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదు

- ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మూడు సంవత్సరాలనుండి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రఘురాం అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని అన్నారు. రెండవ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఆయా యూనివర్సిటీ పరిధిలో నిరవధికంగా డిగ్రీ కళాశాలలు బంద్ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకుండా మౌనంగా ఉండడం సరికాదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు నిరవధికంగా బంద్ చేస్తే విద్యార్థులకు తరగతుల నిర్వహణ, సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఆలస్యమే అవకాశం ఉంటుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేసిందని మాట్లాడిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని ఆనాటి పీసీసీ అధ్యక్షులు చెప్పారన్నారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా నాటి పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. వెంటనే ప్రభుత్వం డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి వారికి రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంపై హామీ ఇచ్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. లేకుంటే పీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. సమావేశంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నగర సహాయ కార్యదర్శి నవీన్, కృష్ణ, నాయకులు టోకు వంశీ, కుషాల్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎడపల్లి



ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎడపల్లి పోలీసులు, మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం..సోమవారం రాత్రి పది గంటల ప్రాంతంలో మంగళ పాడ్ గ్రామానికి చెందిన గడ్డం గంగాధర్ (55) స్థానిక గ్రామ చెరువు కట్టపై బహిర్భూమికి వెళ్లి కాలకృత్యాలు తీసుకోవడానికి చెరువులోకి దిగుతుండగా ప్రమాదవశత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందాడు. స్థానికులు గమనించి గడ్డం గంగాధర్‌ను కాపాడేందుకు ప్రయత్నంచినా ఫలితం దక్కలేదు. చివరికి శవాన్ని బయటకు తీసి అంబులెన్స్‌లో బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కుటుంబీకులు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎడపల్లి, పోలీసులు పంచనామ నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం కోసం బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని పెద్ద కుమారుడు గడ్డం గిరిధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. మృతునికి భార్య, అనిత, ఇద్దరు కుమారులు గడ్డం గిరిధర్, గడ్డం అచ్యు త్, కుమార్తె గౌతమి ఉన్నారు. మంగల్ పాడ్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గడ్డం గంగాధర్ మండల కురుమే గొల్ల యాదవ సంఘం అధ్యక్షునిగా, కురుమే సంఘం జిల్లా కార్యవర్గ సభ్యునిగా పని చేశారు. ఆయన అంత్యక్రియలకు సుడాచైర్మన్ కేష్ వేణు, ఎడపల్లి, మంగళ్ పహాడ్ ఆయా గ్రామాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు. ఆయన అంత్యక్రియలో పాల్గొన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.

ఆధార్ కార్డులను లోకోస్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో వివోఏల సమావేశాన్ని మంగళవారం ఏపీఎం చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వివోఏలు మహిళా సంఘాల ఆధార్ కార్డులను లోకోస్‌లో 100శాతం నమోదు చేయాలన్నారు. వీపీ ఆర్‌పి త్వరగా అప్డేట్ చేయాలని సూచించారు. మహిళా శక్తి యాక్టివిటీస్ గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెంజల్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లసిం గారి లక్ష్మి, సీసీలు భాస్కర్, శ్యామల, శివకుమార్, రాజయ్య, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమా, వివోఏలు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళులు


నివాళులర్పిస్తున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల సిబ్బంది

నవతెలంగాణ-భీమ్‌గల్ రూరల్

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం పితామహుడి జయంతి సందర్భంగా మంగళవారం భీమ్‌గల్ పట్టణం లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ షఫీ కలాం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ షఫీ మాట్లాడుతూ కలాం ను స్ఫూర్తి గా తీసుకొని విద్యార్థులు చదువులో చక్కగా రాణించాలని ఉద్బోదించారు. కార్యక్రమం లో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సన, ప్రిన్సిపాల్ రాధా కృష్ణన్ నాయర్, ప్రైమరీ ఇంచార్జి బిను, పాఠశాల ఏఓ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూడేళ్లుగా స్కాలర్‌షిప్స్ లేవు


రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలేజీల అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్పులు రాకపోవడంతో డిగ్రీ, పీజీ కళాశాలలను రెండు రోజుల నుండి బంద్ పెట్టామని, కళాశాలలు బంద్ పెట్టడానికి గల కారణాలను తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య చంద్ర శేఖర్‌ను మంగళవారం కలిసి వివరించామని అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, కో ఆర్డినేటర్ నరాల సుధాకర్ తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు రాకపోవడంతో ఉద్యోగులకు కొన్ని నెలల నుండి జీతభత్యాలు ఇవ్వలేక పోతున్నామని అన్నారు. ప్రభుత్వానికి తమ ఇబ్బందులను తెలియజేయాలని విన్నవించుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు హరిప్రసాద్, కోఆర్డినేటర్ నరాల సుధాకర్, నిశిత రాజు, సూర్యప్రకాశ్, సుజన్, అరుణ్ కుమార్, రాజు, శ్రీనివాస్, అతీఖ్ తదితరులు పాల్గొన్నారు

ఉషూ మార్షల్ ఆర్ట్స్‌లో తెలంగాణ విద్యార్థి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



అక్టోబర్ 17 నుండి 27 వరకు జార్జియా దేశంలోని బటోమి పట్టణంలో జరగనున్న అంతర్జాతీయ ఉషూ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్స్‌లో నిజామాబాద్‌లోని విజయ్ హైస్కూల్ విద్యార్థి పాల్గొంటున్నట్టు స్కూల్ వ్యవస్థాపకులు తెలిపారు. విజయ్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న ఆకాంక్ష మల్లారం తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉషూ టోర్నమెంట్‌కు ఎంపికైన ఆకాంక్షను, కోచ్ అబ్దుల్ ఉమేర్‌ను విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత ప్రత్యేకంగా అభినందించారు

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యం

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ కార్పొరేటర్లకి కార్యకర్తలకు దిశానిర్దేశించారు. ముందుగా నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే' కాదు పది సంవత్సరాల్లో తీసుకొచ్చిన పథకాలు ప్రతి సామాన్యుడి జీవితంలో మార్పు తీసుకొచ్చాయన్నారు. రాబోయే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయాన్ని సాధించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని ధన్‌పాల్ స్పష్టం చేశారు. మేయర్ పదవిని గెలవడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి పునాదులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని పలు గ్రామాల్లో గతంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గతంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ప్రస్తుత పరిస్థితులను ఆయన పరిశీలించారు. కోన సముందర్ జిల్లా పరిషత్ ఉన్నత, ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజరాజేశ్వరీ నగర్ ప్రాథమిక పాఠశాల, బషీరాబాద్, చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ఇదివరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాల గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల గదుల్లో ఏర్పాట్లను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు పలు సలహాలు, సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే చేయించాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నరేందర్, రాఘవేందర్, శ్రీనివాస్, అనిల్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో భారీ నష్టం

నవతెలంగాణ-ముప్కాల్


కాలిపోయిన వస్తువులు

మండల కేంద్రంలో సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో పలు వ్యాపార సముదాయాలు, గృహాల్లో భారీ మొత్తంలో నష్టం వాటిల్లిందని యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు వద్ద పలు ఇండ్లల్లో టెలివిజన్‌లు, వాషింగ్ మిషన్లు, రిఫ్రిజిరేటర్లతో పాటు దుకాణాలలో ఇతరత్రా వస్తువులు సైతం భారీ మొత్తంలో నష్టపోయినట్లు తెలిపారు. శ్రీరామ సానిటరీ షాప్‌లో దాదాపు రూ.60 వేల రూపాయల విలువైన వస్తువులు నష్టానికి గురైనట్లు షాప్ యజమాని సుశీల్ పవర్ ఆవేదన వ్యక్తపరిచారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూరు గ్రామంలో మంగళవారం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి దేవేందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 వరకు టీకాల కార్యక్రమం నిర్వహిస్తుననట్టు తెలిపారు. అన్ని గ్రామాలలో పశువులకు, ఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని సూచించారు. గాలికుంటు వ్యాధి నోట్లో పుండ్లు పాలు తగ్గడం, మేత మేయకపోవడం వంటివి జరుగుతుందని, వ్యాధి సోకితే అధిక ఖర్చు అవుతుందని పాడి రైతులు, పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, భరత్, సురేష్, మహేష్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లపై వివరాల సేకరణ

నవతెలంగాణ-మద్నూర్


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నాగరాజు

మద్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లపై మండల ప్రత్యేక అధికారి నాగరాజు సర్వే వివరాలు తెలుసు కొని తగు సూచనలు ఇచ్చారు. గ్రామ పంచాయతీ పరిధిలో 350 దరఖాస్తులు రావడం జరిగిందని మండల ప్రత్యేక అధికారికి గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్ వివరించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా, పరిశుభ్రతపై శిక్షణ

నవతెలంగాణ-గాంధారి


మాట్లాడుతున్న పలువురు

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న నీటి సరఫరా నిర్వహణ సిబ్బందికి నాలుగు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డియల్‌పివో సురేందర్ మాట్లాడుతూ.. నీటి సరఫరా నిర్వహణ, లీకేజీలు, మైనర్ రిపేర్‌లు, క్లోరినేషన్, ట్యాంకుల శుభ్రపరచుట, క్లోరినేషన్ కిట్‌ల ద్వారా క్లోరిన్ టెస్ట్ చేయడం గురించి సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబుల్‌ఎస్ డిఈ ప్రవీణ్ కుమార్, ఏంపిడివో రాజేశ్వర్, ఆర్‌డబుల్‌ఎస్ దామోదర్‌రెడ్డి, ఆయా గ్రామాల వార్కర్‌లు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాం ప్రారంభం

నవతెలంగాణ-కామారెడ్డి

మాచారెడ్డి మండల కేంద్రంలోని కోపరేటివ్ సొసైటీ వద్ద రైతు కమిటీ కన్వీనర్ రావుల ప్రభాకర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు కల్లాలను ఏర్పాటు చేసి, వారికి తాటి పత్రీలను, త్రాగడానికి వసతిని కల్పించడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వాన్ని ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక మిషన్లతో పాటు సౌకర్యాలను అందించాలని కోరమన్నారు. ప్రస్తుతం దొడ్డు వడ్లను కొనుగోలు చేయటం జరుగుతుందని, కింటాలుకు రూ.2320 ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పూలచంద్ నాయక్, డైరెక్టర్ ధర్మాజీ కిషనగౌడ్, డైరెక్టర్ బుచ్చిరెడ్డి, సొసైటీ సీఈఓ చంద్రారెడ్డి, ఏఈఓ ప్రభాకర్, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిటీ కన్వీనర్ రావుల ప్రభాకర్

అధికారులు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు అందరూ సమయానికి కార్యాలయానికి వచ్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరగా చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను వద్ద రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని సకాలంలో రైతులు వరి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు. అనంతరం వడ్లం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని సంబంధించిన విషయాలను అడిగి ఆమె తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దశరథ్,ప్రత్యేక అధికారి కిషన్, ఇన్చార్జ్ ఎంపిడిఓ లక్ష్మీకాంతరెడ్డి,వ్యవసాయ అధికారి కిషన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

గొప్ప శాస్త్రజ్ఞుడు డా.ఏపీజే అబ్దుల్ కలాం

- జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గొప్ప శాస్త్రజ్ఞుడు డా.ఏపీజే అబ్దుల్ కలామ్ అని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కొనియాడారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం గర్వించదగిన గొప్ప శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గ నిర్దేశకుడు, మాతృదేశం కోసం జీవితాన్ని ధారపోసిన దేశభక్తుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా.ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు.

సదాశివపగర్ : సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి..నిర్వహించారు తన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి విగ్రహాన్ని పూలమాలతో సత్కరించి, ఘన నివాళులు అర్పించిన సహచట పరిరక్షణ కమిటీ సభ్యులు సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాండబరుడు పని పితామహుడు, భారత మాజీ ప్రథమ పౌరుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం మాట్లాడుతూ తుది శ్వాస వరకు భారత దేశానికి సేవలు అర్పించి, తుది శ్వాస వరకు భారతదేశనికి ఆయన చేసిన సేవలు గొప్పవి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ సాదిక్ అలీ,ఆడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ అధ్యక్షుడు మడూరి శ్రీనివాస్‌గుప్తా కార్యదర్శి నితిన్ కుమార్ ప్రతినిధులు చాకలి గంగయ్య, చాకలి లింగం, చాకలి రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద : బిచ్కుంద మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లోని సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భారతరత్న ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి మిసైల్ మ్యాన్ గా ఎదిగి భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన ఆయన జీవితం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని అబ్దుల్ కలాం జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్. జి. రమేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీ

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని హంగార్గా ఫారం గ్రామంలో ప్రభుత్వ పథకాలను సరైన లబ్ధిదారులకు చెందాలనే ఉద్దేశంతో మంగళవారం ఇందిరమ్మ కమిటీ వేశారు.

ఫిష్ ఫాండ్ యూనిట్ పరిశీలన

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలం భయంపల్లి గ్రామంలో మంగళవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిష్ ఫాండ్ యూనిట్, ఫిష్ పాండ్ ధానా యూనిట్ జిల్లా అధికారులు పరిశీలించారు. మహిళా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థికంగా ఎదగడానికి ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. చేపల పెంపకంలో పాలు జాగ్రత్తలు పాటించాలన్నారు. తగు సూచనలు సలహాలు ఇచ్చారు. డీఆర్‌డీవో సురేందర్, డీపీఎం రమేశ్‌బాబు, ఏపీఎం శ్రీనివాస్ సీసీ సప్న మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని, పట్టణ కేంద్రంలో ఉన్న మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పాత రాజు, ఉపాధ్యక్షులు స్వామిని మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అపర్ణ, ఏవో రాధ, ఏఈఓలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, ఏఎంసీ డైరెక్టర్లు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా ఏడిఏ రత్నం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలం ప్రత్యేక అధికారిగా ఎల్లారెడ్డి ఏ డి ఏ రత్నం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ప్రత్యేక అధికారిగా లక్ష్మీప్రసన్న కొనసాగారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, సూపర్‌oడెంట్ వినోద్ ఉన్నారు.

డీఎస్పీ మహాసమ్మేళన సభ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి

ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) కార్యకర్తల మహాసమ్మేళన సభ కరపత్రాలను మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ కామారెడ్డి జిల్లా కన్వీనర్ బోలేశ్వర్ మాట్లాడుతూ నవంబర్ 3 న జరగబోయే మహాసమ్మేళన సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, డీఎస్పీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. మన హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. 2023 మార్చ్ 15న తెలంగాణ రాష్ట్రం లో... మొట్టమొదటగా 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ పీడిత ప్రజానీకం కోసం,వారి ఆత్మగౌరవం,అధికారం కోసం అగ్రవర్ణ భూస్వామ్య రాజకీయ వ్యవస్థ పై యుద్ధం చేయడానికి, ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి) ని స్థాపించినట్టు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదల రాజ్యం కోసం పార్టీ నిర్మాణం-సమీక్ష-భవిష్య కార్యాచరణ కొరకు ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ బోలేశ్వర్, గంగరాజు, రాజశేఖర్, కవిన్,లక్ష్మణ్,శివరామకృష్ణ, నితిన్, లింగం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధి కోసం కృషి

నవతెలంగాణ-దోమకొండ

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎంపికైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని దోమకొండ మండలంలోని లింగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పోగుల కవిత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు, స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎల్లప్పుడూ సేవలు అందించాలి

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఏడిఈ కిరణ్ చైతన్యను మంగళవారం పలువురు సన్మానించారు. రైతులకు, ప్రజలకు మంచి సేవలు అందించాలని, ఎల్లవేళలా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు మధు, శ్రీనివాస్ ఉన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీకి

ఇప్పటి నుంచే ప్రచారం

- జిల్లాల వారిగా గ్రంథాలయం, ఆస్పత్రులను సందర్శించిన బి.ఎన్.రావు

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పట్టభద్రులుగా మారిన తర్వాత ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మారి ఎంతోమంది ఆవేదనతో జీవిస్తున్నారని అలాంటి వారికి తనకు చేతనైన సహాయం చేయాలని ఉద్దేశంతో ప్రస్తుతం త్వరలో జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సమాజసేవకుడైన బి.ఎస్.రావు ప్రస్తుతం కరీంనగర్ ఎమ్మెల్సీ స్థానం ఉమ్మడి నాలుగు జిల్లాలలో ఆయన విస్తృత ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారు. ఆయా జిల్లాలలో గ్రంథాలయాలను, కళాశాలలను, వైద్యశాలలను సందర్శించారు. ఆయన స్థాపించిన బిఎస్‌రావు ఫౌండేషన్, కరీంనగర్ ఆధ్వర్యంలో వివిధ కోర్సులకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు కావలసిన బుక్కులను కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల్ తదితర గ్రంథాలయాల్లో డిగ్రీ కళాశాలలో పంపిణీ చేస్తు ముందుకు సాగుతున్నారు. పట్టభద్రులు తాము ఎమ్మెల్సీకి ఓటు వేసే సమయంలో కొన్ని విషయాలు ఆలోచించాలని పలు సమావేశాల్లో ఆయన సూచిస్తున్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, పాఠశాలలు, కళాశాలల భవనాలు నిర్మించి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యను వ్యాపారంగా మార్చి రాజకీయాల్లో ప్రవేశించి టికెట్లను కొని ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు పోటీ చెసే వారిని పట్టభద్రులందరూ.. ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి రాజకీయాన్ని కూడా వ్యాపారం చెయ్యకుండా చూడాల్సిన బాధ్యత పట్టభద్రులమైన మన అందరిమీదా ఉందన్నారు. సొంత లాభాల కోసం రాజకీయా లకు వచ్చినా ఇలాంటివారే దేశంలో ఆర్థిక అసమానతలకు బీద తనానికి కారణం అవుతూ ప్రగతి నిరోధక శక్తులుగా మారుతున్నాని తెలిపారు.

ఆయన (నేను) రాజకీయ ప్రక్షాళన చేద్దాం అని ఒక దృఢమైన సంకల్పంతో, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయాలని ఆశయంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ కావాలని ప్రయత్నం చేస్తున్నానన్నారు. సమాజంలో లభ్యమున్న ఉద్యోగాలకు నేడు విద్యార్థులు చదువుతున్న చదువుకి సంబంధం లేక ఎన్నో కోట్ల ఉద్యోగాల భర్తీ కావడం లేదన్నారు. చాలా కళాశాలలో అప్రెంటిషిప్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్టు నిర్మాణం లేబ్స్ అనుభవం, స్కిల్ డెవలప్మెంట్, వొకేషనల్ కోర్సుల ఇవన్నీ ప్రవేశ పెట్టాలని ప్రభుత్వంతో మాట్లాడే ప్రజాప్రతినిధి లేడన్నారు. ఎప్పటినుంచో వస్తున్న సిలబస్ కాకుండా ప్రస్తుత ఉద్యోగాలకు సంబంధించిన సిలబస్‌ను ప్రవేశపెట్టి పాత సిలబస్‌ను మార్చాలని తెలిపారు.


గ్రంథాలయంలో పుస్తకాలను అందజేస్తున్న బి.ఎస్.రావు

చలో నిజామాబాద్

- ఎంఆర్‌పిఎస్ పిలుపు

నవతెలంగాణ-పోతంగల్

చలో నిజామాబాద్‌లో భాగంగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ పిలుపు నిచ్చింది. మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ.. నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఎంఆర్‌పిఎస్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న డా.పైడి ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని మేడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం మందిరంలో విగ్రహాల ప్రతిష్టాపన ఆహ్వానపత్రికను హైదరాబాద్‌లో డా.పైడి ఎల్లారెడ్డి ప్రముఖ శాస్త్రవేత్తకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ మలేబోయిన నారాయణ అందజేశారు. డా.పైడి ఎల్లారెడ్డి మూడు రోజులు పాటు అన్నదాన కార్యక్రమాల ఖర్చు రూ.లక్ష విరాళం అందజేశారు. గ్రామస్తులు ఆయనకు ధన్యవదాలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నెహ్రూ, మేడపల్లి గ్రామ ఉప అధ్యక్షులు రాజగౌడ్, కొటూరి సాయిలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తరలిపోతున్న వరి ధాన్యం


వరి ధాన్యాన్ని లోడ్ చేస్తున్న రైతులు

నవతెలంగాణ-పోతంగల్

మండలంలో వరి కోతలు జోరుగాసాగుతున్నాయి. పొలాలలోని ధాన్యం రోడ్లపై దర్శనమిస్తున్నాయి. వాతావరణం అనుకులించక పోవడంతో, ప్రభుత్వం కొనుగోలు కేంద్రం నామమాత్రంగా తెరిచినా, కొనుగోలు చేయకపోవడం విచారకరమని రైతులు వాపోతున్నారు. కల్లాలలో ఆరపెట్టడం కష్టమవడంతో, పచ్చి ధాన్యం అమ్మడానికి మొగ్గుచూపుతున్నారు. అదే ఆసరాగ తీసుకుని, దళారులు తక్కువ ధరకు కొనడంతో, రైతులకు నష్టం జరుతుందని, కావున తమకు ప్రభుత్వం త్వరగా కొనుగోలుచేసి ఆదుకోవాలన్నారు.

ఆలయ స్థల దాతలను గుర్తించండి

- సరైన గౌరవం లభించడం లేదు
- స్థల దాతల వారసుల ఆవేదన

నవతెలంగాణ-కామారెడ్డి



మాచారెడ్డి మండలంలోని మాచారెడ్డి ఎక్స్‌రోడ్‌ల గల వెంకటేశ్వర స్వామి ఆలయానికి తమ పూర్వీకులు 2ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారని, అలాంటిది ఆ గుడిలో తమకు సరైన గౌరవం లభించడం లేదని వారసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ వారసులలో ఒకరైన రావుల ప్రభాకర్ మాట్లాడుతూ.. మా పూర్వీకులైన రావుల అంత్త య్య, సన్స్, గంధం రాజగోపాల్‌లు మా వారసత్వంగా వచ్చి నటువంటి భూమి సుమారు 2 ఎకరాలు గుడకి దానంగా ఇచ్చురాన్నారు. ఇట్టి భూమి విలువ ప్రస్తుతం సుమారు రూ.10 కోట్లు పలుకుతాది కానీ ఇంతవరకు స్థలం ధాత పేరు పెట్టలేధని తెలిపారు. వారసులమైన మాకు ఏమైనా కార్యక్రమాలు జరుగుతే సరియైన విలువ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా స్థలం ఇచ్చిన దాతల పేర్లు పెట్టాలని, స్థలం ధాతలకు సంబంధించిన వారసులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని, రావుల వారి కుటుంబాల నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని యెడల కోర్టుకు పోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇట్లు రావుల వారి కుటుంబాలు, గంధం వారి కుటుంబాలు కోరుతున్నామని తెలిపారు.


వెంకటేశ్వర స్వామి ఆలయం

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- డీఆర్‌డీఏ పీడీ సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

వరి కోతలు ప్రారంభం కావడంతో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డి.ఆర్.డి.పి.డి సురేందర్ సూచించారు. మంగళవారం లింగంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైతులు వరి కోతలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారని అందుకుగాను గ్రామాల్లో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా పంచాయతీ కార్యదర్శులు తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ లోకి తరలించేలా చూడాలన్నారు. ఉపాధి కింద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని క్షేత సహాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపిడి రమేష్ బాబు, ఎంపీడీవో నరేష్ ఎంపీ మలహరి వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ఏపీఎం శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సురేందర్

వరి ధాన్యం సెంటర్‌లను ప్రారంభించాలి

- మండల ప్రత్యేకాధికారి వామన్ రావ్

నవతెలంగాణ-పిట్లం

వరి ధాన్య కొనుగోలు సెంటర్లను ప్రారంభించాలని మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ (అడిషనల్ డిఆర్‌డిఓ) వామన్ రావు అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని ఆయా గ్రామాలలో వరి ధాన్యము కొనుగోలు సెంటర్ల ఏర్పాటుకు మార్కెట్ కమిటీ , ఐకెపి , సింగిల్ విండో సొసైటీలు , వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారిని కమల , మార్కెట్ కమిటీ సెకరెటరీ శ్రీకాంత్, ఐకెపి ఏ పి యం శిరీష , కార్పోరేషన్ మానిటరింగ్ ఆఫీసర్ మురళి గౌడ్, ఆర్ఐ శీతల్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు.

ఎప్పటికప్పుడు కాంటా చేయాలి

- సోయా మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాధికారి, సొసైటీ సీఈఓ
- గ్రామాల వారీగా తేదీలు

నవతెలంగాణ-మద్నూర్

రైతులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు కాంట చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజు అన్నారు. మద్నూర్ మార్కెట్ కమిటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాజు, మద్నూర్ సొసైటీ సీఈఓ జె.బాబురావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. అన్ని గ్రామాల రైతులు ఒకేసారి సోయాబీన్ పంటలను కేంద్రానికి తీసుకురాకుడదన్నారు. గ్రామాల వారిగా తేదీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏ గ్రామానికి ఏ తేదీ ఇచ్చారో ఆరోజు తీసుకురావాలని సూచించారు. తద్వారా కొనుగోలు కేంద్రమంలో రద్దీ ఏర్పడకుండా, రైతులు నిరీక్షణ చేయకుండా ఉండటానికి గ్రామాల వారీగా టోకెన్లు జారీ చేయడం జరుగుతుందన్నారు, రైతులు సోయాబీన్ తీసుకువచ్చేటప్పుడు మీ మీ గ్రామాల ఏఈఓల వద్ద టోకెన్ రాయించుకొని కేంద్రానికి రావాలని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ బాబు రావ్, ఏఈఓలు, సౌమ్య, అనిల్, బజాన్న, రైతులు, పాల్గొన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ మండల కేంద్రంలోని 11వ వార్డు ప్రజలకు నీటి సమస్య ఎక్కువగా ఉందని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కి ప్రజలు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మంగళవారం బోరును వేయించారు. దీంతో నీటి సమస్య తీరింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి టౌన్ అధ్యక్షులు జేజే నర్సయ్య, అనంతరావు, మహమ్మద్ షాదుల్లా, సయ్యద్ సమి, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


బోరును వేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్ధాపల్లి పాఠశాలలో పలువురికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మిర్ధాపల్లి చెందిన హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్న సీఐ సౌడ సంతోష్ , కామారెడ్డి ఆర్డీవో దార బావయ్య లను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



సీఐ, ఆర్డీవోను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

గల్ఫ్‌వెళ్లిన కొన్ని రోజులకే మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



బతుకు దేరువు కోసం గల్ఫ్‌లోని దుబాయ్‌కు వెళ్లిన కొన్ని రోజులకే ఓయువకుడు మృతిచెందాడు. ఇందల్ వాయి మండలంలోని చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన బోండ్ల శ్రీనివాస్(39) గత నెల 20న బతుకుదెరువు కోసం లేబర్‌గా దుబాయ్‌కి వెళ్ళాడు. అక్కడికి వెళ్లిన వారంలోపే గుండెనొప్పి రావడంతో శ్రీనివాస్ మృతి చెందినట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు. అక్కడే ఉన్న కొందరు గ్రామస్తులు తమ వంతు సహకారం చేసి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. గతంలో సైతం గల్ఫ్‌కు వెళ్లి వచ్చారని, ఇక్కడ అప్పులు పెరిగిపోవడంతో పనులు చేసుకోవడానికి బతుకుదెరువు కోసమే కొన్ని ఏళ్ల తర్వాత దుబాయ్‌కి వెళ్లినట్లు వారు వివరించారు. మృతునికి భార్య కూతురు, కుమారుడు ఉన్నారు బుధవారం స్వగ్రామానికి మృతదేహం వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు.

గ్రామీణ ప్రజలకు సురక్షిత నీటిని అందించాలి

- ఎంపీడీవో బాలగంగాధర్

నవతెలంగాణ-బోధన్

గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సహాయకులుగా పనిచేసే వారు ప్రజలకు సురక్షితమైన నీటిని అందించడానికి చర్యలు తీసుకోవాలని బోధన్ ఎంపీడీవో బాలగంగాధర్ అన్నారు. మంగళవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేసే మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ ఏర్పాటు చేసిందన్నారు. మొదటి రోజు పైప్ లైన్ లీకేజీలు వాటి నివారణ, కుళాయి కనెక్షన్ల ఏర్పాటు, వాటి మరమ్మతులు, సురక్షితమైన నీటిని ప్రజలకు అందించడంపై శిక్షణ అందించారు. అనంతరం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. ఈ శిక్షణ ఈనెల 18 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇంట్రా ఏఈ అనిల్ కుమార్, ఎంపీఓ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలకు వెంటనే మరమ్మతులు చేయాలి

- మంచి నీటి సహాయకులకు శిక్షణ

డిచ్‌పల్లి: గ్రామీణ మంచి నీటి సహాయకులకు 4రోజుల పాటు మిషన్ భగీరథ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు మంగళవారం ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలోని రైతు వేదికలో ఎంపిడిఓ లక్ష్మారెడ్డి ఎఈఈ డిప్‌చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ల్లో ఉన్న గ్రామీణ మంచి నీటి సహాయకులను ఎంపిక చేసి 4రోజుల పాటు శిక్షణ అందజేస్తున్నామని తెలిపారు. నీటి ట్యాంకుల్లో క్రమం తప్పకుండా క్లోరినేషన్ ఏ మోతాదులో వేయాలో తెలుసుకుని అదే విధంగా చేయాలని సూచించారు. ప్రజలకు అందజేసే నీటిని కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే దాన్ని మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. రోజుకు ఒక అంశంపై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో ఎఈఈ సాయికిరణ్, మండల విద్యాశాఖాధికారి శ్రీధర్, ట్రైనర్ లీయఖత్ పాల్గొన్నారు.


డిచ్‌పల్లి: అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ లక్ష్మారెడ్డి



బోధన్: మాట్లాడుతున్న ఎంపీడీవో బాల గంగాధర్

స్టార్టర్, సబ్‌మర్సబుల్ పంపుపై అవగాహన ఉండాలి

- మిషన్ భగీరథ డిఈఈ గంగారాం

జక్రాన్‌పల్లి: గ్రామ మంచినీటి సహాయకులు స్టార్టర్ సబ్‌మర్సబుల్ పంపుపై అవగాహన కలిగి ఉండాలని మిషన్ భగీరథ డిఈఈ గంగారాం అన్నారు. మంగళవారం మండలంలోని అర్గుల్ గ్రామంలో మిషన్ భగీరథ కార్యాలయంలో ఆర్మూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ టెక్నికల్ పర్సన్స్ మాట్లాడుతూ.. మొదటగా గ్రామ నీటి సహాయకులు గ్రామంలో ప్రతి ఇంటికి నీరు అందించాలంటే మోటారు స్టార్టరు ఏ విధంగా నడుస్తుంది ఆన్ ఆఫ్ ఏ విధంగా చేయాలి మోటర్ ఏ విధంగా సర్వీసిస్తుంది అనే విషయాలపై వివరించారు. కార్యక్రమంలో మిషన్‌భగీరథ గ్రిడ్ డీఈ శివకృష్ణ, ఆర్మూర్ ఎంపీడీవో సాయిరాం, మిషన్ భగీరథ ఏఈలు మోహన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చైర్‌మెన్‌లు రొడ్డ సాయన్న, మధు, మారుతి, రంజిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

- నాలుగు బైక్‌లు సీజ్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామశివారులోగల గాంధీ నగర్‌లో వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఎస్సై తిరుపతి మంగళవారం తెలిపారు. రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్న హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారుల బైక్‌లను సీజ్‌చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

కొలిప్యాక్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- ఎమ్మెల్యేను కలిసిన మాజీ ఎంపీటీసీ, గ్రామస్తులు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కొలిప్యాక్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి విన్నవించినట్లు కొలి ప్యాక్ మాజీ ఎంపీటీసీ తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని చెప్పారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కొలిప్యాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మద్దుల రమేష్, మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

కార్యకర్త నుండి నుడా చైర్మన్ వరకు ప్రస్థానం

- పార్టీకి కట్టుబడి ఉన్నవారికి గుర్తింపు : కేశవేణు
- 21న ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఒక సామాన్య కార్యకర్తగా ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగంలో పనిచేసిన కేశ వేణుకు నుడా పదవి దక్కింది. నిజామాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (నుడా) చైర్మెన్‌గా కేశ వేణును నియ మిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

1986లో ఎన్ఎస్‌యుఐ కార్యకర్తగా చేరిన ఆయన 2024లో నిజామాబాద్ నుడా చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత టీపీసీసీ హెూదాలో ఉన్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి కేశ వేణు పనిచేశారు. 1989 లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ నాయకుడిగా పని చేశారు. 1993-95లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా,1995-2005 లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2005-2010లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్‌గా సేవలందించారు. నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 2010 నుండి కొనసాగుతున్నారు. 2018 డిసెంబర్ నుండి 19 ఫిబ్రవరి వరకు నిజామాబాద్ ఇన్చార్జి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కేశ వేణుకు ప్రభుత్వం నామినేటెడ్ పదవిలో నుడా చైర్మన్ వరించింది.

అంతకుముందు..

కేశ వేణు 16 ఏప్రిల్ 1968లో నిజామాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసం బిఎ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు. నిజామాబాద్ సెపక్‌తక్రా అసోసియేషన్ అధ్యక్షులుగా మొదట పనిచేశారు. నిజామాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు. నిజామాబాద్ నగర కురుమ సంఘం చైర్మన్‌గా కూడా పని చేశారు.

కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని నూతనంగా నుడా చైర్మన్ గా ఎన్నికైన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు అన్నారు. పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. తాను నమ్ముకొని పనిచేసిన దానికి ఫలితం దక్కింద న్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా కట్టుబడి పని చేస్తానని తెలిపారు. తనకు సహకరిం చిన సీనియర్ పార్టీ నాయకులు, పెద్దలు ప్రతి ఒక్క రికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

21న నుడా చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం..

నుడా (నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంటు అథారిటీ) చైర్మెన్‌గా నియమితులైన కేశ వేణు ఈ నెల 21న బాధ్యతలు స్వీకరించనున్నారు. నిజామాబాద్ నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో నుడా కార్యాలయం ఉంది. అక్కడ ప్రమాణ స్వీకారం చేసేందుకు కాంగ్రెస్ నగర కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, జిల్లాకు చెందిన కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు, కార్యకర్తలు, హాజరుకానున్నారు.

అతిథి అధ్యాపక ఫిజికల్ డైరెక్టర్ దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దాస్‌నగర్ సమీపంలో గల జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ ధాత్రిక వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో ఎంపిఎడ్‌లో 55శాతం మార్కులు సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు. తాత్కాలిక పద్ధతిన పనిచేయుటకు ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను తీసుకొని ఈనెల 17న 10:30కి కళాశాలకు రావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

గుడుంబా కేసులో ఒకరి బైండోవర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గుడుంబా తయారీ కేసులో మండలంలోని హస కొత్తూర్ వడ్డెర కాలనీకి చెందిన ఇరుగదిండ్ల రేణుకను మంగళవారం తహసిల్దార్ ఆంజనేయులు ముందు బైండోవర్ చేసినట్లు మోర్తాడ్ ఎక్సైజ్ సిఐ గుండప్ప తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో గుడుంబా తయారు చేస్తున్న రేణుకను పట్టుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ చేశామన్నారు. మొదటి తప్పుగా కౌన్సిలింగ్ నిర్వహించి పంపించినట్టు తెలిపారు. గత జులైలో మరోమారు గుడుంబా తయారు చేస్తున్న రేణుకను రెండోసారి పట్టుకున్నామని, తహసిల్దార్ ముందు బైండోవర్ చేయగా నోటీసులు ఇచ్చి రూ.10వేల జరిమానా విధించడం జరిగిందన్నారు. జరిమానా చెల్లించేందుకు మూడు నెలల సమయం ఇచ్చినట్టు తెలిపారు. మూడు నెలల సమయం గడిచిన జరిమానా చెల్లించకపోవడంతో మరో మారు రేణుకను మంగళవారం తహసిల్దార్ ముందు హాజరు పరిచినట్లు వివరించారు. మందలించి జరిమానా చెల్లించేందుకు పది రోజుల సమయాన్ని ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు కళ్యాణి మనోజ్, అశోక్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

తినేముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు ఆర్డీవో మన్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు చేతులు కడుక్కునే విధానం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అపరిశుభ్రమైన చేతులతో ఆహార పదార్థాలు ముట్టుకొని తినడం వలన అధిక సంఖ్యలో రోగాలు రావడానికి అపరిశుభ్రమైన చేతులే కారణమన్నారు. ప్రతిరోజు ఆహారం తినే ముందు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రకాష్, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం స్థానిక పద్మశాలి విజయ సంఘ భవనంలో ఏర్పాటుచేశారు. 22సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులంతా ఒకరిని ఒకరి ఆత్మీయ పలకరింపులతో ఉప్పొంగి పోయారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రుక్మయ్య, దామోదర్, రాజేశ్వర్, గంగాధర్ లను ఆహ్వానించి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులంతా తమ గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఒకచోట చేరిన విద్యార్థులు ఆనాటి మధురస్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంతో ఉత్సాహంగా గడిపారు. సహపంక్తి భోజనాలు చేసి గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుడ్ల నవీన్, సుధాకర్, జగన్, ప్రవీణ్, రమేష్, నరేష్, బాలరాజ్, బాల్ రెడ్డి, అరుణ్ రెడ్డి, భూపేశ్, అనిల్, విద్యార్థినిలు సృజన, స్రవంతి, మంజుల, సృజన, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్ బిలోలి గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు జి.సాయిరెడ్డి, గొసుల శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుద్దూస్, ఏ .శ్రీనివాస్, క్రాంతి కుమార్, సురేష్ పాటిల్, సద్దాం, బాబు నాయక్, ఎండి అహ్మద్ ఖాన్, యోగేష్ పాటిల్, సాయినాథ్, నరసయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోపం ఉన్న పిల్లలకు చికిత్స

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో మంగళవారం పోషకాహార లోపంతో బాధపడుతున్న ఐదు సంవత్సరాలలోపు పిల్లల్ని గుర్తించి ఆర్ బి ఎస్ కే టీం డాక్టర్ మనోజ్ అవసరమైన మందులు, సలహాలు సూచనలు అందజేశారు. పిల్లలకు సరైన సమయంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అమితా, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ, అంగన్వాడీ టీచర్స్ వినోద, లక్ష్మీ, లత, ఫార్మసిస్ట్ యాదవ్ గౌడ్, సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎం మాధవి, ఆశా వర్కర్లు రేణుక, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

విలీన సభ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి/(వేల్పూర్) ఆర్మూర్

ఐఎఫ్‌టీయును టీయుసీఐలో విలీనం చేస్తూ ఈనెల 20న హైదరాబాద్‌లో నిర్వహించే విలీన సభ పోస్టర్లను మండల కేంద్రంలో మంగళవారం ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందన్నారు. దేశ సంపదను, కార్మికుల జీవితాలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణం అవసరమన్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 14 రాష్ట్రాల్లో కార్మికుల పక్షాన పోరాడుతున్న టియుసిఐ లో ఐఎఫ్‌టియును విలీనం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో దేశంలో కార్మికుల హక్కుల కోసం కనీస వేతనాల అమలుకోసం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌ల రద్దు కోసం మరింత విప్లవ స్ఫూర్తితో పోరాడుతామన్నారు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో రెండు కార్మిక సంఘాల విలీనం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఈనెల 20న హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు మురళి కార్మికులు గణేష్, ధర్మపురి శ్రీనివాస్, ప్రవీణ్, ఇంతియాజ్, రమేష్, గంగాధర్, సాయిబాబా, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

(వేల్పూర్) ఆర్మూర్: 14 రాష్ట్రాల్లో సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న టి. యుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభ ఈనెల 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో నిర్వహించనున్నట్టు ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు జి.అరవింద్ పిలుపునిచ్చారు. విలీన సభను బీడీకంపెనీలో పనిచేసేవారు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండలంలోని అమీనాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1978లో భారత కార్మిక సంఘాల సమైఖ్య ఏర్పడిందని తెలిపారు. ఐఎఫ్‌టియు అనుబంధంగా 26 రంగాల కార్మికుల యూనియన్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో, ఇస్తారు రమేష్, ఇస్తారు జ్యోతి, కొయ్యటి పద్మ, నట్టుకరి ప్రభావతి, ఆకుల యసుమతి, తలారి మల్లవ్వ, తోకల స్వరూప, ఆకుల స్వరూప, తోకల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన


ఎల్ఆర్ఎస్ పై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఎంపీఓ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును గ్రామాల్లోని క్షేత్రస్థాయిలో పర్యటించి మొబైల్ యాప్ ద్వారా పరిశీలించి నమోదు చేస్తున్నామని ఎంపిఓ రాజ్‌కాంత్ రావు అన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండలం లోని ఇందల్ వాయి గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్టు తెలిపారు. ఎల్ఆర్ఎస్‌లో చేసుకున్న దరఖాస్తుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి జియో ట్యాగింగ్ ద్వారా ఎల్ ఆర్ ఎస్ 2020 యాప్లో నమోదు చేస్తున్నట్టు చెప్పారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి చుక్కబొట్ల భరత్, కారోబార్ పోచయ్య దరఖాస్తు దారులు ఉన్నారు.

సాఫ్ట్‌బాల్ బాలికల జిల్లా ప్రాబబుల్స్ జట్టు ఎంపిక



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపికలో 30 మంది బాలికలను ప్రాబబుల్‌కు ఎంపిక చేసినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు మంగళవారం నుండి ఈ నెల 17 వరకు శిక్షణ శిబిరం నిర్వహిస్తామన్నారు. తుది జట్టును ఎంపిక చేసి ఈనెల 18 నుంచి 20 వరకు వరంగల్ జిల్లాలో జరిగే రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ ఎంపికలో ప్రిన్సిపల్ టేకులపల్లి నళిని, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత, అకాడమీ కోచ్‌లు వి.మౌనిక, ఈ నరేష్, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన పద్మ శ్రీకాంత్‌ను మంగళవారం రోజు నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ బోయిని విఠల్, గోపాల్పేట్ కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ కొరపా తు శేఖర్ శాలువాతో సన్మానించారు. నూతనంగా చైర్మన్గా నియమితులైన అందుకు శుభాకాంక్షలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి గాంధారి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎల్ ఆర్ ఎస్, వరి కొనుగోలు కేంద్రాలు, తదితర విషయాలనుపై సమీక్షించిన తరువాత గండివేట్‌లో కల వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సతీష్ రెడ్డి, ఎంపిడివో రాజేశ్వర్, డిప్యూటీ తహశీల్దార్ రవీందర్, ఆర్ఐ ప్రతిప్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

ఎల్ ఆర్ ఎస్ క్షేత్ర స్థాయి ధృవీకరణ పక్రియను వేగవంతం చేసి నిర్ధిత సమయంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం.జ్యోతి, డియల్ పివో శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మంగళ వారం దోమకొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్ టీమ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ బాలింత మహిళలకు పౌష్టిక ఆహారం సరఫరాలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. పిల్లలు సెంటర్‌కు వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

బ్యాంక్ మేనేజర్ సరికొండనాగరాజు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్యాంకులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ సరికొండ నాగరాజు అన్నారు. మంగళవారం ఇందల్‌వాయి మండలంలోని యెల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సమీపాన ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. రైతులకు పంట రుణాలు, వ్యవసాయ తాకట్టు రుణాలు, ఇంటి రుణాలు, వాహన రుణాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. బ్యాంక్‌లో డిపాజిట్‌లు, బీమా సంబంధిత వాటిపై రైతులకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ మేనేజర్ రావుల సంతోష్ కుమార్, ప్రాసెసింగ్ ఆఫీసర్ దీపిక, క్యాషియర్ శ్రీలేఖ, రైతులు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం సేవలందించాలి

- యస్‌సిఎంహెడ్ సత్యనారాయణ
- అంబులెన్సుల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



ప్రజలకు నిరంతరం సేవలందించాలని యస్‌సిఎంహెడ్ సత్యనారాయణ తెలిపారు. జిల్లాలో ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 వాహనాల నిర్వహణ యస్‌సిఎంహెడ్ సత్యనారాయణ నిజమబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నిజమాబాద్‌లో 108,102,1962 ఎఫ్‌హెచ్‌ఎస్ వాహనాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వాహనాల పనితీరు, సిబ్బంది రికార్డుల పరిశీలించి, తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ శ్రీకాంత్, 108 సిబ్బంది, సంతోష్‌రెడ్డి, కే.రాజు, రాజయ్య, 1962 ఎఫ్‌హెచ్‌ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో సుద్దులంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- జిల్లాకేంద్రంలో మత్స్యకారుల సంఘభవనానికి కృషి
- లైఫ్ జాకెట్లకోసం 10 లక్షలు మంజూరు

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జిల్లాకో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో భాగంగా మన జిల్లాలోని సుద్దులం గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో పాఠశాల రానున్నట్లు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి వెల్లడించారు. మంగళవారం అయన మండలంలోని రామడుగు ప్రాజెక్టులో ప్రభుత్వం మత్స్యకారులకు అందించిన ఉచిత చేపపిల్లలను వదిలారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ మత్స్యకారులకు మభ్యపెట్టి, మధ్యవర్తులు, ఆంధ్రవారికి అందలం ఎక్కించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి మత్స్యకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి ఆదుకునే దిశగా నాణ్యమైన చేపపిల్లలతోపాటు వారే స్వయంగా మార్కెట్ చేసుకునే విధంగా వారిని లక్షాధికారులుగా తీర్చి దిద్దే కార్యాచరణ చేస్తుందని అన్నారు. మత్స్యకారుల్లోని మహిళలకు స్వశక్తిపై శిక్షణ అందించి వారు ఎదిగే విధంగా ముందుకు తీసుకెళ్లే యోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మత్స్యకారుల స్థలంలో ఆరు ఎకరాల్లో వారికీ సంఘ భవనం ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. అలాగే నియోజక వర్గంలోని 7 మండలాల్లో వారికి సంఘ భావన నిర్మాణాలకు నిధులు అందించి పక్కా భవనాలు ఏర్పాటుకు నిధులు అందించే ఏర్పాటు చేస్తామని అన్నారు.



చేపపిల్లలను ప్రాజెక్టులో వదులుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, తదితరులు

ప్రమాదవశాత్తు గంగపుత్రులు చేపలవేట సమయంలో మృతి చెందిన వారికి 5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వారికీ లైఫ్ జాకెట్లకోసం తన సొంత నిధులనుండి 10 లక్షలు అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ప్రజలకు ట్రైనింగ్ ఇచ్చి పనులు చూపించే బాధ్యత తీసుకోనున్నదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చనుందని తెలిపారు. రుణమాఫీపై ఎలాంటి అపోహలు రైతన్నలు పెట్టుకోవద్దని ఇప్పటికే 18వేల కోట్ల రుణమాఫీ అయిందని, రెండు లక్షలపై బాకీ ఉన్నవారికి త్వరలో మాఫీ చేయనున్నామని అన్నారు. మత్స్యకారుల సంఘం వారు తమ సొసైటీలను బలోపేతం చేసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. అంతకు ముందు గ్రామస్థులు పశు సంవర్ధక శాఖ వారు ఏర్పాటు చేసిన పశు వులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. గ్రామాల్లోని రైతులు తమ పశువులకు ప్రభుత్వం అందించే ఉచిత టీకాలను ఇప్పించాలని అన్నారు. నెల రోజులు చేపట్టే ఈకార్యక్రమంలో గ్రామా గ్రామాన టీకాలు ఇస్తారని తెలిపారు. ప్రభుత్వం 75 శతం సబ్సిడీపై అందించే గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యశాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మెన్ సాయి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ముప్పగంగారెడ్డి, జిల్లా డెలికేట్ నాయకుడు శేఖర్ గౌడ్, అదనపు కలెక్టర్ అంకిత్, మత్స్యశాఖ ఏడి ఆంజనేయులు, ఫీల్డ్ అధికారి నగేష్, మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, హొన్నజిపేట సొసైటీ చైర్మెన్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో భారీ దొంగతనం

నవతెలంగాణ-బోధన్



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

బోధన్ పట్టణంలో సోమవారం రాత్రి భారీ నగదు చోరీ జరిగింది. ఆచన్ పల్లి వద్ద శ్రీనివాస్ నగర్ కాలనీలో నివాసం ఉండే శాఖమూరి వెంకటేశ్వర రావు అనే వడ్ల వ్యాపారి ఇంట్లో సోమవారం రాత్రి దొంగలుపడి భారీ నగదు, బంగారం చోరి చేసిన ఘటన కలకలం రేగింది. సోమవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో తన కుటుంబ సభ్యుల్తో కలిసి హైదరాబాద్‌కు ఫంక్షన్ కోసం వెళ్లినట్లు బాధితుడు తెలిపారు. అయితే తిరిగి వేకువ జామున 3 గంటలకు ఇంటికి రాగా మెయిన్ గేట్ తాళం పగులగొట్టి ఉందని తెలిపారు.ఇంట్లో వెళ్లి పరిశీలించగా బీరువా తాళం పగులగొట్టి ఉందని అందులోని 50 లక్షల నగదు, బంగారు ఆభరణాలు దొంగిలించారని తెలిపారు. తనకు వ్యాపారంలో భాగంగా వచ్చినవి, అలాగే అప్పుగా తెచ్చినవి మొత్తం 50 లక్షల నగదు ఇంట్లో ఉందని తెలిపారు. తాళం పగులగొట్టినట్లు చూసి తక్షణమే పోలీసులకు ఫోన్ చేయగా పోలీసులు వచ్చి సీసీ టీవి పుటేజీలను పరిశీలించారని అందులో ఒకే వ్యక్తి కనిపించాడని బాధితుడు తెలిపారు. ఈ విషయమై పట్టణ సీఐ వెంకటనారాయణను వివరణ కోరగా శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఉండే వడ్ల వ్యాపారి ఇంట్లో దొంగలు 50 లక్షల నగదు, 20 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించారని తెలిపారు. సంఘటన స్థలానికి ఏసీపీ శ్రీనివాస్ చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు.

అంతరాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ దొంగల పట్టివేత

- 50 వేల విలువైన సామగ్రి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-బోధన్



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు మండలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి విలువైన సామాగ్రిని దొంగిలించిన అంతరాష్ట్ర దొంగలను మంగళవారం బోధన్ రూరల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద నుండి 50వేల రూపాయల విలువైన 110 కిలోల కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ ఎసిపి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం బోధన్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం సాలూరు క్యాంప్ గ్రామం వద్ద బోధన్ రూరల్ పోలీసులు వాహనాల తనఖీలు చేపడుతుండగా మహారాష్ట్ర నుండి వస్తున్న ఎర్టిగా కార్‌ను తనిఖీ చేయగా అందులో కాపర్ వైర్, పనిముట్లు లభించాయని తెలిపారు. కారులో ఉన్న అంతరాష్ట్ర దొంగలు భీమ్ రావు, రాజు, సంతోష్‌లను అదుపులో తీసుకుని విచారించి వారి నుంచి కాపర్ వైర్, పలు పనిముట్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. వీరిపై జిల్లా వ్యాప్తంగా 26 కేసులు నమోదయ్యాయని తెలిపారు. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, నవీపేట్ మండలంలో 7 కేసులు, బోధన్ పట్టణ పరిధిలో 5 కేసులు, వర్ని మండలంలో 3 కేసులు, నందిపేట్ లో ఒక కేసు నమోదు అయిందని తెలిపారు. వీరు జల్సాలకు అలవాటు పడి ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని విలువైన సామాగ్రిని ఎత్తుకెళ్తున్నట్టు పేర్కొన్నారు. బోధన రూరల్ సీఐ విజయబాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి సంయుక్తంగా అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్నారని వారికి రివార్డ్ అందిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో బోధన రూరల్ సీఐ విజయబాబు, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా సౌండ్ సిస్టంలను కిరాయికి ఇచ్చిన ఇద్దరికి జైలుశిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా సౌండ్ సిస్టంలను కిరాయికి ఇచ్చిన ఇద్దరికి జైలు శిక్ష విధించినట్టు ఎస్ఐ రఘుపతి మంగళవారం తెలిపారు. నగరానికి చెందిన వంకాడే ఓం ప్రకాష్, ముందెందుల విజయ్ కుమార్ సౌండ్ సిస్టంలను కిరాయికి ఇచ్చారు. దీంతో వారిపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదుచేశారు. కోర్టులో రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగ ఓం ప్రకాష్‌కు ఒకరోజు, విజయ్ కుమార్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్టు ఎస్‌హెచ్‌ఓ రఘుపతి తెలిపారు. కావున సౌండ్ సిస్టం ఉపయోగించి ప్రజలకు ఇబ్బంది కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పోలీస్ విభాగం నుంచి ఎడ్యుకేషన్ విభాగానికి ఎంపిక

- సిబ్బందిని అభినందించిన పోలీస్ కమీషనర్



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎడ్యుకేషన్ విభాగానికి ఎంపికైన సిబ్బంది

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎడ్యుకేషన్ విభాగంలోని ఎస్‌జిటిలు, పిఈటిలు, స్కూల్ అసిస్టెంటులుగా ఎంపిక అయ్యారు. ఎంపికైన సిబ్బందికి పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఐపియస్‌ను మంగళవారం పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ విభాగంలో 24 గంటలపాటు ప్రతీ రోజు విధులు నిర్వహిస్తూ మరో విభాగానికి ఎంపిక కావడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. విద్యార్థులకు మంచి చదువులు నేర్పించి మంచి ఉద్యోగం చేసేవిధంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఎంపికైన సిబ్బంది వివరాలు డి.మహేష్ స్కూల్ అసిస్టెంట్-మ్యాథ్స్, కె.నాగేంద్రబాబు-ఎస్.జి.టి, ఎమ్.లిఖిత-ఎస్.జి.టి, కె.నాగరాజు-ఎస్.జి.టి, డి.సంధ్య-ఎస్జీటీ, ఎమ్.వినోద్ కుమార్-ఎస్.జి.టి, కె.నవీన్-పి.ఈ.టి, పి.హరీష్-పిఈటీలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) కోటేశ్వర రావు, అదనపు డిసిపి (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు

- ఆటపాటలతో ఆడపడుచుల సందడి

నవతెలంగాణ-ఎడపల్లి





బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మండల కేంద్రంలో మంగళవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చారు. వాకిట్లో బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ ఆడారు. దసరా తరువాత ఎడపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలాఅంటూ పాటలు, పాడుతు ఘనంగా జరుపుకున్నారు. పోయి రావామ్మా.. మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ.. గ్రామ సమీపంలోగల బతుకమ్మ చెరువులో బతుకమ్మలను వదిలారు. ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, ప్రధాన వీధుల్లో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి, అలాగే బతుకమ్మ చెరువు వద్ద సైతం పోలీసుల భద్రత ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

విద్యా, వైద్యం, క్రీడలకు ఎనలేని కృషి కాంగ్రెస్‌తోనే

- కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ క్యాంపెయిన్ కమిటీ స్టేట్ జాయింట్ కన్వీనర్ కైసర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విద్యా వైద్యం, క్రీడలకు ఎనలేని కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ క్యాంపెయిన్ కమిటీ స్టేట్ జాయింట్ కన్వీనర్ కైసర్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ, ఎంఐఎం పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. బిజెపి పార్టీ కేంద్రంలో ఉండి క్రీడలకు ఎందుకు ప్రాధాన్యతను ఇవ్వలేరన్నారు. కిషన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై నోరు జారితే ఊరుకోమని హెచ్చరించారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే హక్కు లేదన్నారు. మూడు పార్టీలు ప్రజలకు ఏమి చేయలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులకు డిఎస్పి ఉద్యోగం కల్పిస్తూ, ఇల్లు, భూమి కూడా ఇచ్చామని తెలిపారు.

విద్యారంగంలో గురుకులాలను ఏర్పాటు చేసి అందులో అందరికీ న్యాయం చేశారని, వైద్య విభాగంలో అర్హులున్నవారికి ఉద్యోగం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పై మాట్లాడుతున్న ప్రతి ఒక్కరూ హైదరాబాద్‌లో కాలువలను నాళాలను, కబ్జాలకు పాల్పడ్డారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. నిజామాబాద్‌లో స్టేడియం కోసం ఎన్ని ప్రతిపాదనలు చేసిన ఎవరూ పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అథ్లెటిక్స్ కోసం 8 ట్రాక్ స్టేడియంల నిర్మాణాలకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి మాట్లాడాలన్నారు. తప్పుడు ఆరోపణలు నిందలు వేయకూడదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, నగర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సర్దార్ నరేందర్ సింగ్, నిజామాబాద్ సేవాదళ్ కోఆర్డినేటర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

- రుద్రూర్‌లో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన
- ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్

నవతెలంగాణ-వర్ని



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న చైర్మన్

రైతులకు అందుబా టులో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఉంటాయని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో ప్రాథ మిక సహకార సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యంను దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని, నష్ట పోవద్దని అన్నారు. ఎక్కువ ధర వస్తే అమ్ముకోవచ్చని చూచించారు. రైతులు ధాన్యం విషయంలో ఎలాంటి ఆందోళన చెంద కుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని లాభం పొందాలని తెలిపారు. కార్యక్రమంలో వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, మండల అధ్యక్షులు తోట అరుణ్, సొసైటీ అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూం రెడ్డి, వినోద్ గౌడ్, రమేష్ రెడ్డి, మనోహర్, మధు, బాల్ రెడ్డి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో బెంచ్‌ల ఏర్పాటు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టిఐ జిల్లా ప్రతినిధి రవీందర్ మంగళవారం ప్రయాణికుల కొరకు బెంచిలను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్టాండ్ లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే తన వంతు సహకారంగా బస్టాండ్ లో లైటింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేణు, రామగిరి, కంట్రోలర్ మల్లేష్, తదితరులు ఉన్నారు.

వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించి ఆదుకోండి

- సోషల్ మీడియా వేదికగా కుటుంబ సభ్యుల వినతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



వైద్యం కోసం ఆర్థిక సహాయాన్ని అందించి దాతలు ఆదుకోవాలని మండల కేంద్రానికి చెందిన మేకల సురేష్ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. మేకల సురేష్ బ్రెయిన్ స్ట్రోక్‌తో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సురేష్‌కు ముగ్గురు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆస్పత్రిలో మెరుగైన వైద్యం చేయించేందుకు కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి సురేష్ వైద్యానికి సహకరించాలని సోషల్ మీడియా వేదికగా స్థానిక వాట్సాప్ గ్రూపులో కుటుంబ సభ్యులు పోస్టులు పెట్టారు. దీంతో స్పందించిన పలువురు సురేష్ కుటుంబానికి ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం పంపించి వైద్యానికి భరోసా కల్పిస్తున్నారు. బాధితుడి ఆర్థిక పరిస్థితి చాలా దీనంగా ఉన్నందున, గ్రామ నివాసి అయినందుకు ఆయనకు తోచినంత సహాయం చేద్దాం అంటూ పలువురు దాతలు కూడా ముందుకు వచ్చి పోస్టులు పెట్టారు. దీంతో చాలామంది తోచిన విధంగా డబ్బులు పంపించి గొప్ప మనసు చాటుకున్నారు. ఆర్థిక సహాయం చేయాలనుకునే దాతలు ఫోన్ పే నెంబర్ 6300937956 కు పంపించాలని కుటుంబ సభ్యులకు కోరారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

నవతెలంగాణ-రెంజల్/జక్రాన్‌పల్లి/బాల్కొండ

జాతీయ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దూపల్లి గ్రామంలో పశు వులకు గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ విట్టల్ పేర్కొన్నారు. దూపల్లి గ్రామంలో 148 తెల్ల జాతి పశువులు, 297 నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జూనియర్ పశు వైద్యాధికారులు నాగరత్న, గంగరాజు, సిబ్బంది లక్ష్మణ్, సావిత్రి, గోపాల్ మిత్ర భాస్కర్, యశ్వంత్, రైతులు, పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. గ్రామంలోని 535 గేదెలకు, 152 ఆవులకు గాలికుంటు నివారణ టీకాలను ఇచ్చినట్టు మండల పశువైద్యాధికారి శిరీష తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ వైద్యాధికారి శశిరేఖ, పశు వైద్యశిబ్బంది అనిల్, గోపాల మిత్రులు రాజ్ కుమార్, పద్మారావు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

ఎడపల్లి:మండలకేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు-జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఐదవ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు ఎడపల్లి పశువైద్యాధికారి ప్రమోద్ కుమార్ తెలిపారు. సుమారు 434 పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి ప్రమోద్ కుమార్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మహేందర్, నాగభూషణం, సుశాంత్, పోశెట్టి, ఖాసీఫ్ పాల్గొన్నారు. టీకాలు వేయించుకుని పశువులకు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు.



జక్రాన్‌పల్లి :టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

బాల్కొండ :పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి బాల్కొండ (బాల్కొండ, ముప్కాల్, మెండోరా) మండల పరిధిలో గాలికుంటు నివారణ ఉచిత టీకాల కార్యక్రమం నేటి నుంచి నవంబర్ 14వరకు నిర్వహించనునట్టు మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజు మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని పశువులకు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో టీకాలు వేస్తారని పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రామారెడ్డి:మండల కేంద్రంలోని పశు వైద్య శాలలో మంగళవారం మండల పశు వైద్యులు రామచంద్ర ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా పశు వైద్యులు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. వచ్చే నెల 14వ తేదీ వరకు వివిధ గ్రామాల్లో దశలవారీగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు అందజేస్తామని తెలిపారు. 45 మంది పాడి రైతులకు చెందిన 228 పశువులకు టీకాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు సంజయ్ కుమార్, పశు వైద్య సిబ్బంది శ్రీనివాస రావు, నారాయణ, రమేష్, ఆంజనేయులు, బాలమణి, రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.